## క్లుప్తంగా

### ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం



పరకాల : పట్టణంలోని బస్టాండ్ కూడలిలో బీజేపీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పూర్ణాచారి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విశ్వకర్మల, విశ్వబ్రహ్మణుల సంక్షేమం కోసం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమని తెలిపారు. ప్రధాని చొరవపై విశ్వకర్మ, విశ్వబ్రహ్మణ సంఘాలు సంతోష వ్యక్తం చేస్తున్నాయని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని పథకాలూ కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల పేదలను ఆదుకునేలా ఉన్నాయన్నారు. విశ్వకర్మల సంఘాల తరపున ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మారేడుకొండ భాస్కరాచారి, దంచనాల సత్య, వెలకంటి శ్రీనివాస్, కోటి లింగాచారి, భిక్షపతి, రాజు, లక్ష్మణ్, చంద్రమౌళి, సూర్యప్రకాశ్, సతీష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

### సరస్వతీ మాత, బుద్ధ విగ్రహాల ప్రతిష్ఠాపన



భీమదేవరపల్లి : మండలంలోని ముల్కనూర్ గ్రామంలోని ప్రజాగ్రంథాలయంలో రూ.5 లక్షల విలువైన సరస్వతీ మాత, బుద్ధ విగ్రహాలను శుక్రవారం అత్యంత వైభవంగా ప్రతిష్ఠించారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విగ్రహ దాత రమేష్‌రెడ్డితోపాటు స్టాంప్‌లు, రిజిస్ట్రేషన్ శాఖ జాయింట్ ఐజీ శ్రీనివాసులు, ప్రజాగ్రంథాలయ చైర్మన్, జెడ్పీటీసీ వంగ రవి, సర్పంచ్ మాడ్గుల కొంరయ్య, ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్, మాజీ సర్పంచ్ వంగ అరుణ, గొల్లపల్లి లక్ష్మయ్య, అయిత కిషన్ ప్రసాద్, మూల శ్రీనివాస్, పల్ల ప్రమోద్‌రెడ్డి, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, తాళ్ల వీరేశం, సుద్దాల సంపత్, చిదురాల శ్యాం తదితరులు పాల్గొన్నారు.

### నేడు సీనియర్ కబడ్డీ ఎంపిక పోటీలు



ధర్మసాగర్ (వేలేరు) : హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4న వేలేరు మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ మైదానంలో జోనల్ స్థాయి సీనియర్ యువతీ, యువకుల కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్టు హనుమకొండ జోనల్ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి మహ్మద్ సద్దాం హుస్సేన్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హనుమకొండ జోన్ పరిధిలోని ధర్మసాగర్, వేలేరు మండలాలను జోన్‌గా విభజించనున్నారని తెలిపారు. ఎంపికలో రెండు మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు. ప్రతిభ కనబర్చిన జట్టు ఈనెల 8న హనుమకొండ జేఎన్ స్టేడియంలో నిర్వహించనున్న మహ్మద్ వజీర్ ఖాన్ మెమోరియల్ సూపర్ లీగ్, నాకౌట్ పద్ధతిలో నిర్వహించనున్న అంతర్ జోన్ల కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నట్టు వివరించారు. ఇతర వివరాల కోసం సెల్ నంబర్ 8712912912లో సంప్రదించాలని కోరారు.

### బిహార్ వివాహిత ‘స్వధార్’కు తరలింపు

భీమదేవరపల్లి : రెండు రోజులుగా మండలంలోని కొత్తపల్లి బస్టాండ్‌లో తలదాచుకుంటున్న బిహార్‌కు చెందిన గర్భిణిని సర్పంచ్, సీడీపీఓ హనుమకొండలోని స్వధార్ హోంకు శుక్రవారం తరలించారు. వివరాలిలా.. ఈనెల 2న బిహార్‌కు చెందిన వివాహిత కొత్తపల్లి బస్‌స్టేషన్‌లో ఉండగా స్థానికులు గమనించి సర్పంచ్ పొన్నాల హేమలతకు సమాచారం అందించారు. దీంతో సర్పంచ్ సదరు వివాహితకు ఆహారం, నీరు అందించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో భీమదేవరపల్లి సీడీపీఓ స్వరూప, ఏఎస్సై సంపత్, సర్పంచ్ హేమలత శుక్రవారం బస్టాండ్‌కు వచ్చి సదరు వివాహితతో మాట్లాడారు. తన పేరు ఖుష్బూ అని, బిహార్‌కు చెందిన మహిళగా ఆమె సమాచారం ఇచ్చారు. కుటుంబ, ఇతర విషయాలు చెప్పలేదు. కాగా ఆమె ఐదు మాసాల గర్భవతిగా అనుమానం వ్యక్తం చేసిన అధికారులు పోలీసుల సహకారంతో ప్రత్యేక వాహనంలో హనుమకొండలోని స్వధార్ హోంకు తరలించారు.

# పంటల రక్షణలో అప్రమత్తత అవసరం



ఎల్కతుర్తి : పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు

ఎల్కతుర్తి : పంటలను పురుగులు, తెగుళ్ల బారి నుంచి రక్షించుకోవడంలో అప్రమత్తత అవసరమని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, ఏడీఏ దామోదర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో రైతులు సాగు చేసిన వరి, మిరప, ఇతర పంటలను వ్యవసాయ శాఖ, ఏరువాక కేంద్రం, వరంగల్ ప్రాంతీయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. రైతులకు శాస్త్రవేత్తలు సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్‌సింగ్, ఏడీఏ దామోదర్‌రెడ్డి మాట్లాడారు. వరిలో కాండం తొలుచు పురుగు, జింకు ధాతు లోపం, సల్ఫేట్ ఇంజూరీ ఉన్న క్రమంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాండం తొలుచు పురుగు, జింకు ధాతు లోపం, సల్ఫేట్ ఇంజూరీ నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. క్లోరంత్రి నిలిప్రోల్ 60 ఎంఎల్ లేదా పెరాక్రి, క్లోరంత్రి నిలిప్రోల్ ప్లస్ లాంబ్డా సిహాలోత్రిన్ కలిపి ఎకరానికి 80 ఎంఎల్ లేదా కార్టప్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాము ఎకరాకు, వేపనూనె మందు 500 ఎంఎల్‌తో కలిపి ఎకరాకు పిచికారీ చేయాలని తెలిపారు. అలాగే కార్బో ఫిరాన్ గుళికలు ఎకరానికి 10 కిలోలు లేదా కార్‌టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఎకరానికి 8 కిలోలు లేదా క్లోరంత్రి నీలిప్రోల్ గుళికలు 4 కిలోలు ఎకరానికి చల్లాలని సూచించారు. మిరపలో బ్లాక్ త్రిప్స్ నివారణకు ఎకరానికి 20 తెలుపు, పసుపు, నీలంరంగు, జిగురు రాసిన అట్టలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎకరానికి 350 మిల్లీలీటర్ల పిప్రోనిల్, వేపనూనె 500 మిల్లీలీటర్లు కలిపి పంటకు ఒకటి లేదా రెండు దఫాలుగా పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త నర్సయ్య, ఏఓ రాజ్‌కుమార్, ఏఈఓలు కళ్యాణి, రాజ్‌కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



ఐనవోలు : మాట్లాడుతున్న రాజన్న, సౌమ్య

ఐనవోలు : మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలోని శనగ పంటలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కేవీకే ప్రధాన శాస్త్రవేత్త ఎస్.రాజన్న రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్.సౌమ్య శనగపంటలో మొగ్గ దశలో నీటి తడిని ఇవ్వాలని రైతులకు సూచించారు. చేలల్లో ఎండు తెగులును గమనించి నివారణకు రిడోమెల్ ఎంజెడ్ 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. రైతులకు పలు సందేహాలను నివృత్తి చేసి అవగాహన కల్పించారు.

## అయ్యప్ప స్వామి ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



ప్రత్యేక పూజలు చేస్తున్న వేద పండితులు

కమలాపూర్ : మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ ధర్మశాస్తా సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడ్రోజులపాటు జరుగనున్న ప్రతిష్ఠాపనోత్సవాల్లో భాగంగా మొదటి రోజు కలశ గణపతి పూజ, పుణ్యాహవాచనం, స్వస్తి వాచనం, రక్షా బంధనం, అఖండ దీపారాధన, రుత్విక్ వరణం, దీక్షాదారణ, వాస్తు పర్యగ్నికరణం, నేత్రబంధనం, వాస్త, యోగినీ, క్షేత్రపాలక, నవగ్రహ సర్వతోభద్ర మండల పూజలు, కుంభ ప్రతిష్ఠా యాగశాల ప్రవేశం, ద్వారతోరణ, ధ్వజ కుంభారాధనం, అగ్నిప్రతిష్ఠ, నిత్య హోమాలు, నిత్య పూర్ణాహుతి, జలాదివాసం, ఆదివాస హోమాలు, నిత్య హోమం, నిత్య పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేశరాజుపల్లి మాజీ సర్పంచ్ ఇజ్జగిరి సంపత్‌కుమార్ రూ.8 లక్షల వ్యయంతో అయ్యప్ప స్వామి, కుమారస్వామి, గణపతి తదితర దేవతామూర్తుల విగ్రహాలను సమకూర్చారు. కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త, గురుస్వామి ఇందుర్తి జానకి రామారావు, లక్ష్మణమూర్తి, విజయ శేఖరాచార్య, తిరువేంగళాచార్యులు, సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నేరెళ్ల అశోక్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల రాజయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు ఎండపెల్లి మల్లారెడ్డి, కోశాధికారి రామగిరి శ్రీధర్, డైరెక్టర్లు జక్కు కృష్ణమూర్తిగౌడ్, మౌటం కుమారస్వామి, గువ్వాడి సదానందం, పల్లపు రవి, అపరాది సుధాకర్, పెరుమాండ్ల సమ్మయ్యగౌడ్, నరేందర్ రెడ్డి, చంద్రసేనాచారి, మురళి, శివశంకర్, యుగేందర్, రాజిరెడ్డి, చంద్రారెడ్డి, వెంకటస్వామి, రాజు సాయి చరణ్‌గౌడ్, ఐలయ్య పాల్గొన్నారు.

## అంకితభావంతో పని చేస్తేనే అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ సుమలత

ఆత్మకూరు : అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పని చేస్తేనే మండల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ మార్క సుమలత తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు నివేదికలు సమర్పించారు. ఎంఈఓ రమాదేవి మాట్లాడుతూ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని సూచించారు. కొత్తగట్టు సర్పంచ్ బొల్ల నరేష్ మాట్లాడుతూ తాము గ్రామ పంచాయతీ ద్వారా చేసిన పనులకు సంబంధించి బిల్లులు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి వివరణ ఇస్తూ మేజర్ గ్రామ పంచాయతీలకు బిల్లులు వచ్చాయని, త్వరలోనే అన్ని పంచాయతీలకు బిల్లులు వచ్చేలా చొరవ తీసుకుంటామని తెలిపారు. ఎంపీపీ మార్క సుమలత మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి కావడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కీలకమని చెప్పారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ పనులు చేయాలని సూచించారు. ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ సురేష్‌కుమార్, మిషన్ భగీరథ ఏఈ సతీష్, పశు వైద్యాధికారి డాక్టర్ ధర్మానాయక్, పీఆర్ ఏఈ లత, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అంకూస్, సర్పంచ్‌లు బలరామ్, రవికుమార్, యాదగిరి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు అర్షం వరుణ్‌గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## పేద దళితులకు బోర్లు మంజూరు చేయండి



మంత్రి ఈశ్వర్‌తో మాట్లాడుతున్న నాయకులు

శాయంపేట : పేద దళిత రైతులకు బోర్లు మంజూరు చేయాలని కోరుతూ సాంఘిక సంక్షేమ, మైనార్టీ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సాంఘిక సంక్షేమ వసతి గృహ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు రమేష్ వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్‌లో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను రమేష్ ఆధ్వర్యంలోని బృందం శుక్రవారం కలిసింది. తొలుత పూల బొకే అందించారు. అనంతరం వినతిపత్రం అందజేసి సమస్యలు వివరించారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం రాష్ట్ర సలహాదారు బీరెల్లి రజనీకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగి మస్కి కల్యాణ్, తదితరులున్నారు.

## ఆరోపణలు సరికాదు : బీజేపీ



కమలాపూర్ : మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల కోసం కేటాయించిన స్థలంలో బీజేపీ నాయకులకు లావాదేవీలు ఉన్నాయని ఎస్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఆరోపణలు చేయడం సరికాదని బీజేపీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వెంకట్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

## హామీల అమలులో పాలకులు విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

శాయంపేట : ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. మండలంలోని మాందారిపేట గుట్టల్లోని ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసిన చోట శుక్రవారం ఆ పార్టీ జెండాను శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పేదలను ఉద్దేశించి మాట్లాడారు. పేదలకు అండగా పార్టీ ఉంటుందని తెలిపారు. పేదలకు ఇంటి స్థలం కేటాయించి నిర్మాణానికి రూ.5 లక్షలు సాయం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయసారధి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, నాయకులు అనిల్‌కుమార్, సంతోష్, రాజుగౌడ్, రాజేందర్, అశోక్, సదానందం, మారేపల్లి క్రాంతికుమార్, మనోజ్, బుజ్జన్న, చింతల భాస్కర్, దామరకొండ కొమురయ్య, సుమన్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యాబోధనలో సృజనాత్మకత కీలకం



ఎల్కతుర్తి : మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి



ఐనవోలు : మాట్లాడుతున్న రమేష్

ఎల్కతుర్తి : విద్యాబోధనలో సృజనాత్మకత కీలకమని జిల్లా సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ‘తొలిమెట్టు’ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షించి మాట్లాడారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. తప్పనిసరిగా టీఎల్‌ఎం ఉపయోగించి బోధన సాగించాలని చెప్పారు. ఉపాధ్యాయులు బోధించిన మోడల్ పాఠ్యంశాన్ని పరిశీలించి సృజనాత్మక దృక్పథాన్ని అభినందించారు. కార్యక్రమంలో పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

**‘తొలిమెట్టు విజయవంతం చేయాలి**

ఐనవోలు : ‘తొలిమెట్టు’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ ఆఫీసర్ రమేష్ కోరారు. మండల కేంద్రంలో ఐనవోలు కాంప్లెక్స్ హెచ్‌ఎం పాక శ్రీహర్షుడు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్యఅతిథిగా రమేష్ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యాబోధనలో టీఎల్‌ఎం వాడాలని సూచించారు. పీరియడ్ ప్లాన్లు రాస్తూ విద్యార్థుల్లో సామర్థ్యం పెరిగేలా కృషి చేయాలన్నారు. శ్రీహర్షుడు మాట్లాడుతూ ప్రతినెలా విద్యార్థుల సామర్థ్యాలకు సంబంధించిన అంశాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అలాగే ఫార్మేటివ్, సమ్మేటివ్ పరీక్షల ఫలితాలను కూడా ఆన్‌లైన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ గొట్టిముక్కల శ్రీనివాస్, రిసోర్స్‌పర్సన్లు చుంచుకాల లింగారావు, మాచవరం మధుకర్, వేణుగోపాలస్వామి, నర్సింహాచార్యులు, జయేందర్‌రెడ్డి, సీఆర్పీ రాజ్‌కుమార్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలికలు జాతీయస్థాయిలో రాణించాలి



సంగీతను అభినందిస్తున్న సీఐ సంజీవ్

కమలాపూర్ : బాలికలు జాతీయస్థాయిలో రాణించాలని సీఐ సంజీవ్ ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్ విద్యార్థిని మౌటం సంగీత జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికకాగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెను ఎంఈఓ రాంకిషన్‌రాజుతో కలిసి సీఐ సంజీవ్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం సీఐ మాట్లాడారు. గతేడాది జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సంగీత డిస్కస్ త్రోలో అత్యంత ప్రతిభ కనబర్చి ఈనెల 10 నుంచి 12 వరకు బీహార్‌లోని పాట్నాలో జరగనున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంగీత జాతీయస్థాయిలోనూ రాణించి పాఠశాల కీర్తిప్రతిష్టలు ఇనుమడింపజేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతిరెడ్డి, హెచ్‌ఎం ఎస్పీ.రంగనాథ్, ఆర్‌యూపీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.అబ్దుల్లా, ఎస్‌ఎంసీ చైర్మన్ వైనాల సుభాష్, ఉపాధ్యాయులు భారతీదేవి, రమేష్, శ్రీదేవి, సంజీవరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, వాసు, నీలాదేవి, సౌందర్య, రజిత, ఎఫ్‌ఎస్.అలీ, చంద్రకళ హుస్సేన్ అలీ, రమ తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం



కంటిపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నడికూడ : అంధత్వ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని సర్పంచ్ ఊర రవీందర్ తెలిపారు. మండల కేంద్రంలోని కంటివెలుగు కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందన్నారు. గ్రామంలోని 1550 మందికి పరీక్షలు నిర్వహించగా 450 మందికి కళ్లద్దాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. వైద్యులు, సిబ్బంది, ఆశావర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ డాక్టర్ బాలకృష్ణ, హెచ్‌ఈఓ డాక్టర్ సంపత్, హెల్త్ అసిస్టెంట్ వేణు, వంశీ, రవీందర్, ఏఎన్‌ఎం విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ‘ఏసీడీ’ని ఉపసంహరించుకోవాలి



సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

శాయంపేట : విద్యుత్ వినియోగదారులపై ఏసీడీ పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్ నీల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ ఫ్రంట్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడారు. ప్రజలపై ప్రభుత్వం విద్యుత్ ఏసీడీ చార్జీలు ఏప్రిల్ నుంచి యూనిట్‌కు 30 పైసల నుంచి ప్రతినెలా పెంచేందుకు విద్యుత్ డిస్కమ్‌లకు అనుమతి ఇవ్వడం దుర్మార్గమన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఊదరగొట్టి తదనంతరం ఇష్టారాజ్యంగా విద్యుత్ బిల్లులు పెంచేందుకు తెగబడుతోందని మండిపడ్డారు. ఏసీడీ చార్జీలను తక్షణమే నిలిపేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పరికరాల భూమయ్య, కూసం బుచ్చయ్య, చిలుక రాజన్న, చిలుక కొమురయ్య, గాజు కొమురయ్య, గాదం సమ్మయ్య, మల్లయ్య, రవి, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితోనే గ్రామ అభివృద్ధి



లైన్‌మెన్ కృష్ణను సన్మానిస్తున్న గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు

దామెర : సమష్టిగా కృషి చేస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గట్ల విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కొగిల్వాయిలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభలో ప్రజలు పలు సమస్యలను పాలక మండలి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని చెప్పారు. నూరు శాతం వసూలుకు సహకరించాలని కోరారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో త్వరలో గ్రామంలోని అన్ని అంతర్గత రహదారిలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ప్రజలు నూరు శాతం పన్నుల వసూలుకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వ నిధులతో, ఎమ్మెల్యే సహకారంతో భవిష్యత్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. అనంతరం ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన పంచాయతీ కార్యదర్శి సరళ, విద్యుత్ లైన్‌మెన్ వస్కుల కృష్ణ, హెల్పర్ రఘులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అక్తర్, ఎంపీటీసీ సంగరబోయిన మౌనిక కిరణ్, ఉపసర్పంచ్ గోల్కొండ సాంబయ్య పాల్గొన్నారు.

## అగ్రంపహాడ్ జాతరలో భక్తుల మొక్కులు



గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

ఆత్మకూరు : మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ మినీ జాతరలో భక్తులు శుక్రవారం మొక్కులు చెల్లించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే కాకుండా ఇతర వివిధ ప్రాంతాల నుంచి జనం కుటుంబాలతో సహా భారీగా తరలివచ్చారు. సమ్మక్క-సారలమ్మ తల్లులకు బంగారం (బెల్లం), కొబ్బరికాయలు సమర్పించారు. పూజారులు గుల్లపెల్లి సాంబశివరావు, గోనెల సారంగపాణి, గోనెల వెంకన్న ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఈఓ శేషగిరి, శ్రీనివాస్ ఏర్పాట్లు చేశారు.

## అవగాహనతో బంగారు భవితకు బాటలు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రశాంత్

కమలాపూర్ : సమాజంలో వస్తున్న మార్పులు, రుగ్మతలు, అభివృద్ధిపై అవగాహన పెంచుకుంటే బంగారు భవితకు బాటలు వేసుకోవచ్చని ప్రముఖ సైకాలజిస్ట్ మొగిలిచెర్ల ప్రశాంత్ తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ)లో కెరీర్ గైడెన్స్, న్యూట్రీషన్, బ్యాడ్ అండ్ గుడ్ టచ్, తదితరాలపై ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ మొగిలిచెర్ల ప్రశాంత్ మాట్లాడారు. కెరీర్ గైడెన్స్, న్యూట్రిషన్, బ్యాడ్ అండ్ గుడ్ టచ్, పోషకాహార లోపం, మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు ఆరోగ్యం, చదువుపై చైతన్యవంతం కావాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుకోవడంతోపాటు భవిష్యత్‌కు బాటలు వేసుకునే దిశగా అవగాహన పెంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అర్చన, ఉపాధ్యాయినులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ‘భారత్ బచావో’ను జయప్రదం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

శాయంపేట : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు విధానాలను నిరసిస్తూ హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో ఈనెల 5న తలపెట్టిన భారత్ బచావో సదస్సులో ప్రజలు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ సాహితీ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ కోగిల చంద్రమౌళి కోరారు. మండల కేంద్ర సమీపంలోని దర్గా వద్ద సదస్సు కరపత్రాలను శుక్రవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంద ప్రభాకర్, మాజీ సర్పంచ్ కోగిల రాజయ్య, నాయకులు మంద సదానందం, కోర్నెల్, కుమారస్వామి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.